కలెక్టర్‌ను కలిసిన నవోదయ ప్రిన్సిపాల్

కలెక్టర్‌కు పెయింటింగ్‌ను అందజేస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

నిజాంసాగర్, ఫిబ్రవరి 25: నిజాంసాగర్ జవహార్ నవోదయ ప్రిన్సిపాల్ సత్యవతి తమ ఉపాధ్యాయుల బృందంతో కలిసి కలెక్టర్ జితేశ్ వీ పాటిల్‌ను ఆదివారం కలిశారు. మార్చి 15వ తేదీన కలెక్టర్ అధ్యక్షతన నిజాంసాగర్ జవహార్ నవోదయ విద్యాలయంలో పాలక మండలి సమావేశం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆమె కలెక్టర్‌ను కలిశారు. నవోదయ విద్యాలయంలో అంతర్గత రహదారుల నిర్మాణం, విద్యార్థుల ప్రగతి గురించి కలెక్టర్‌కు వివరించారు. నవోదయ ఆర్ట్ ఉపాధ్యాయుడు జియావుద్దీన్ గీసిన పెయింటింగ్‌తోపాటు తెలుగు ఉపాధ్యాయుడు శ్యాంప్రసాద్ రచించిన 'సాహిత్య ప్రభలు' అనే పుస్తకాన్ని అందజేశారు. పాలక మండలి సమావేశానికి కలెక్టర్‌ను ఆహ్వానించారు. ఆమెవెంట ఉపాధ్యాయులు ప్రభాకర్, కోటేశ్వర్ తదితరులు ఉన్నారు.

ప్రశంసా పత్రాలను అందుకుంటున్న విద్యార్థులు

రాష్ట్రస్థాయి పోటీల్లో

పిట్లం విద్యార్థుల ప్రతిభ

పిట్లం, ఫిబ్రవరి 25: మండలకేంద్రంలోని బ్లూబెల్స్ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను చాటారు. వేదిక్, అబాకస్ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపడంతో నిర్వాహకులు వారికి ప్రశంసా పత్రాలు అందజేశారని ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి ఆదివారం తెలిపారు. హైదరాబాద్‌లోని విశ్వం ఎడ్యుకేషనల్ స్కూల్ ల్యాబ్‌లో పోటీలు నిర్వహించారని పేర్కొన్నారు. విద్యార్థులు రికిల్‌గౌడ్, అశ్విత్, సాయిశ్రీ, ఉపాధ్యాయుడు దేవేగౌడ్ పాల్గొన్నారు.

ఎన్నాళ్లీ ఎదురుచూపులు ?

మారేపల్లి - డోంగ్లీ రోడ్డుకు మోక్షమెప్పుడో..?

- పొలాల మధ్య నుంచి 33 ఫీట్ల బాట
- బుట్టదాఖలవుతున్న ప్రజల విన్నపాలు

మారేపల్లి నుంచి మండల కేంద్రం డోంగ్లీ వరకు ఉన్న మట్టి రోడ్డును బీటీగా మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఏండ్లుగా బీటీ రోడ్డు కోసం వారు ఎదురుచూస్తున్నారు. రెండు గ్రామాలకు పొలాల మధ్య నుంచి 33ఫీట్లతో నక్క బాట ఉన్నది. దీనిని బీటీ రోడ్డుగా మార్చాలని ప్రజా ప్రతినిధులకు ఎన్ని విన్నపాలు ఇచ్చినా బుట్టదాఖలు అవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. –డోంగ్లీ, ఫిబ్రవరి 25

మారేపల్లి నుంచి డోంగ్లీ వరకు ఐదు కిలోమీటర్ల దూరం ఉంటుంది. పూర్వకాలం నుంచి ఈ రెండు గ్రామాలను కలుపుతూ పొలాల మధ్య నుంచి 33 ఫీట్ల నక్కబాట ఉన్నది. ఈ రెండు గ్రామాల మధ్య ఉన్న రోడ్డును బీటీ రోడ్డుగా మారిస్తే ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. బీటీ రోడ్డుగా మార్చాలని ప్రజా ప్రతినిధులకు ఎన్ని వినతిపత్రాలను అందజేసినా.. పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

మూడు గ్రామాల ప్రజలకు లబ్ధి..

ప్రస్తుతం మట్టి రోడ్డును బీటీగా మార్చితే మూడు గ్రామాల ప్రజలకు సౌకర్యవంతంగా మారనున్నది. మారేపల్లి, మల్లాపూర్, లక్ష్యాపూర్ గ్రామాల ప్రజలకు ఈ రోడ్డు మార్గంలో ప్రయాణించి డోంగ్లీకి వస్తే దూరం చాలా తగ్గుతుంది. ప్రస్తుతం మారేపల్లి నుంచి డోంగ్లీకి రావాలంటే 12కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయితే దూరం తగ్గుతుంది. రవాణా మార్గం మెరుగుపడితే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని ప్రజలు అంటున్నారు.

మారేపల్లి–డోంగ్లీ గ్రామాల మధ్య ఉన్న మట్టి రోడ్డు

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి దుర్మరణం

వర్ని/ ఇందల్వాయి, ఫిబ్రవరి 25 : వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం చెందారు. వర్ని మండలకేంద్రంలో ఆదివారం జరిగిన రోడ్డుప్రమాదంలో బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగి ఈర్నాల పంత్ కుమార్ (60) మృతిచెందాడు. చందూరు నుంచి బాన్సువాడ వైపు బైక్‌పై వెళ్తున్న పంత్ కుమార్ బైక్ అదుపుతప్పి కిందపడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణకుమార్ వెల్లడించారు. ఇందల్వాయి పోలీస్‌స్టేషన్ పరిధిలోని దేవీతండా వద్ద జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో కుమార్ (30) అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కుమార్ నిజామాబాద్‌లో ఉంటున్న తన బావ వద్దకు వెళ్లి, తిరిగి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొట్టింది. కింద పడిన కుమార్ తల పైనుంచి వెనుక నుంచి వస్తున్న లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రాజగోపుర నిర్మాణానికి విరాళం

దోమకొండ, ఫిబ్రవరి 25: మండల కేంద్రంలోని చాముండేశ్వరీ దేవి ఆలయ రాజగోపుర నిర్మాణానికి బోడపుంటి సురేఖ కాశీనాథ్ దంపతులు రూ.10,116 విరాళం అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ కుంచాల శేకర్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు బావి శరత్ చంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక అధికారులుగా మహేంద్ర చారి, నవీన్ ఎంపిక

కామారెడ్డి, ఫిబ్రవరి 25 : కామారెడ్డి అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు మహేంద్ర చారి, నవీన్ కుమార్‌ను ఖేల్ ఇండియా యూనివర్సిటీ అథ్లెటిక్స్ పోటీలకు సాంకేతిక అధికారులుగా నియమించినట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సారంగపాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25 నుంచి 28 వరకు నాలుగు రోజులపాటు అసోం రాష్ట్రంలోని గౌహతి పట్టణంలో నిర్వహించే ఖేలో ఇండియా జాతీయస్థాయి యూనివర్సిటీ అథ్లెటిక్స్ పోటీల్లో సాంకేతిక అధికారులుగా పని చేయనున్నారని తెలిపారు. వీరు ఎంపిక కావడంపై కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, కార్యదర్శి అనిల్ కుమార్ అభినందించారు.

ఘనంగా మహా పడిపూజ

పడి పూజ నిర్వహిస్తున్న శివ మాలధారులు

కామారెడ్డి, ఫిబ్రవరి 25 : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో మల్లికార్జున సిండికేట్ ఆధ్వర్యంలో ఆదివారం మహా పడి పూజను ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు జమాల్పూర్ భుజంగరావు, గట్ల బాలుతో కలిసి 120 మంది శివ మాలధారులు పడిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు జంగం వికాస్, గ్రామస్తులు నిట్టు నారాయణరావు, లద్దూరి లక్ష్మీపతి యాదవ్, ఉరుదొండ నరేశ్, నీలం వెంకటి, మామిండ్ల అంజయ్య, కౌన్సిలర్లు కాసర్ల గోదావరి, పోలీసు కృష్ణాజి రావు, శివ మాలధారులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

WANTED
★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

FINANCIAL SERVICES
★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311956-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

మైసమ్మ ఆలయంలో పూజలు

నస్రుల్లాబాద్, ఫిబ్రవరి 25 : నస్రుల్లాబాద్ మండలం మైలారం గ్రామ శివారులో ఉన్న మైసమ్మ ఆలయంలో ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు ఆలయ ప్రాంగణంలో వన భోజనాలు చేశారు. ఆలయ ప్రాంగణంలో జాతర కొనసాగింది.

ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

యోగా గురువు రాంరెడ్డిని సన్మానిస్తున్న యోగా సభ్యులు

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

కామారెడ్డి, ఫిబ్రవరి 25 : పట్టణంలోని అశోక్‌నగర్‌లో ఉన్న పతంజలి యోగా సమితి ఎస్ఎస్‌వై యోగా సెంటర్ వార్షికోత్సవాన్ని యోగా భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువు రాంరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి రోజూ యోగా చేయడంతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ నరేందర్, గాంధారి మాజీ జడ్పీటీసీ తానాజీరావు, యోగా గురువు గరిపల్లి అంజయ్యగుప్తా, బాస రఘుకుమార్, అంజయ్య, ఈశ్వర్, కర్ణశ్రీ, హిమబిందు, సిద్ధాగౌడ్, ఎల్లయ్య, రాములు యాదవ్, ఎల్లంకి సుదర్శన్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

గురువును కలిసిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

బాన్సువాడ రూరల్, ఫిబ్రవరి 25 : మాజీ మంత్రి, ధర్మపురి మాజీ ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ తన గురువైన బోర్లం క్యాంపునకు చెందిన పెద్దపట్లోళ్ల విఠల్‌రెడ్డిని ఆదివారం బోర్లం క్యాంపులో మర్యాదపూర్వకంగా కలిశారు. సింగరేణి సంస్థలో కార్మిక నాయకుడిగా పని చేస్తున్న సమయంలో విఠల్‌రెడ్డి ఉద్యమ నాయకుడిగా, గురువుగా కొప్పుల ఈశ్వర్‌కు అండగా ఉండేవాడు. ఈ సందర్భంగా ధర్మపురి బీఆర్ఎస్ నాయకులతో కలిసి వచ్చి విఠల్‌రెడ్డి దంపతులను కలిసి వారి యోగాక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ధర్మపురి నియోజకవర్గ నాయకులు శంకర్, భూంరెడ్డి, మల్లేశం, ఏలేటి కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు బాపురెడ్డి, సుభాష్, సంజీవ్ రెడ్డి, సృజన్‌రెడ్డి, సతీశ్ తదితరులు ఉన్నారు.

గురువు విఠల్‌రెడ్డితో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 25: పట్టణంలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఉదయం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ సత్యనారాయణ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని 1,2,3వ వార్డులు, అంబేద్కర్ చౌరస్తా నుంచి దేవునిపల్లి గ్రామం వరకు, గాంధీ చౌక్ నుంచి ఆదర్శ పాఠశాల వరకు, పెద్ద మసీదు, ఇనాందార్ గల్లీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ముమ్మరంగా సీసీ రోడ్ల నిర్మాణ పనులు

ఎల్లారెడ్డి మండలంలోని మత్తమాల, వెంకటాపూర్, డోంగ్లీ మండలంలోని పెద్ద టాక్లీ గ్రామాల్లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డి/ ఎల్లారెడ్డి రూరల్/ పిట్లం/ డోంగ్లీ, ఫిబ్రవరి 25: ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులను మంజూరు చేస్తుండడంతో అవసరం ఉన్న వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రజల ప్రయాణానికి ఇబ్బందులు లేకుండా సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నట్లు స్థానిక నాయకులు పేర్కొంటున్నారు.

డోంగ్లీ మండలంలోని పెద్ద టాక్లీ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక నాయకులు ఆదివారం ప్రారంభించారు. గ్రామాభివృద్ధి కోసం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు రూ.ఐదు లక్షలు మంజూరు చేయడంతో వాటితో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు విలాస్ గైక్వాడ్, మాధవ్, యాదవ్‌రావు పాటిల్, సాయిలు గొండా, మహ్మద్, అబ్దుల్, దిలీప్ గైక్వాడ్ తదితరులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డి మండలంలోని మత్తమాల గ్రామంలో సీసీ రోడ్డు పనులను జడ్పీటీసీ ఊషాగౌడ్ ప్రారంభించారు. ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.ఐదు లక్షలతో ఒకటో వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అశోక్‌రెడ్డి, స్థానిక నాయకులు, గ్రామ యువకులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డి మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో రూ.ఐదు లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులను గ్రామ నాయకులు ప్రారంభించారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు నిధులను మంజూరు చేశారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

పిట్లం మండలం అల్లాపూర్‌లో..

పిట్లం మండలంలోని అల్లాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను నాయకులు ప్రారంభించారు. రూ.పది లక్షల ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు నాయకుడు జంబిగె హన్మాండ్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మురళీగౌడ్, నాయకులు సాయిరెడ్డి, మోహన్‌రెడ్డి, మల్లేశం, విఠల్, లింగం, పోచయ్య, ప్రకాశ్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

అధ్వానం.. పల్లె ప్రకృతివనం

లక్ష్మాపూర్‌లోని పల్లె ప్రకృతి వనం

డోంగ్లీ, ఫిబ్రవరి 25: గ్రామాల్లో ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాల నిర్వహణ అధ్వానంగా మారింది. మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లో పల్లె ప్రకృతి వనాలను అప్పట్లో ఏర్పాటుచేశారు. ప్రస్తుతం వాటి నిర్వహణ ఎవరూ పట్టించుకోకపోవడంతో అవి పిచ్చిమొక్కలకు కేంద్రాలుగా మారాయి. అందులో నాటిన మొక్కలు కూడా ఎండిపోతున్నాయి. ఇప్పటికైనా పంచాయతీ ప్రత్యేక కార్యదర్శులు, మండల అధికారులు స్పందించి పల్లె ప్రకృతి వనాలను అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు రేణుకా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం

దోమకొండ, ఫిబ్రవరి 25: మండలంలోని ముత్యంపేట గ్రామంలో ఉన్న రేణుకా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని సోమవారం నుంచి బుధవారం వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, గౌడ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ హిందీ ఉపాధ్యాయుడికి సన్మానం

బాన్సువాడ, ఫిబ్రవరి 25 : బాన్సువాడ మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడికి డాక్టరేట్ పట్టా వచ్చిన సందర్భంగా బాన్సువాడ జూనియర్ కళాశాలలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నార్ల అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. జుక్కల్ మండలంలోని బిజ్జల్‌వాడి అనే చిన్న గ్రామంలో నిరుపేద కుటుంబంలో విజయ్‌కుమార్ జన్మించాడని అన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని, కూలీ పనిచేసి చదువును పూర్తి చేసుకున్న విజయ్‌కుమార్ 'సమకాలీన్ హిందీ కహాని యోమే గ్రామీన్ జీవన్' అనే అంశంపై ఉస్మానియ విశ్వవిద్యాలయం హిందీ విభాగంలో డాక్టర్ సంగీత వ్యాస్ పర్యావేక్షణలో ప్రొఫెసర్ మాయాదేవి చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టాను పొందాడని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ (ఆర్‌యూపీపీటీ) జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రజాక్, రాష్ట్ర కార్యదర్శి మంత్రి మధుసూదన్, సీనియర్ నాయకులు ఎల్లయ్య, రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు లాల్‌సింగ్, ప్రసన్నకుమార్, యాదవ్, శ్రీనివాస్‌రావు, నర్సయ్య, ఖదీర్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆజాద్ హిందూ యూత్ ఆత్మీయ సమ్మేళనం

రామారెడ్డి, ఫిబ్రవరి 25: మండల కేంద్రంలోని ఆజాద్ హింద్ యూత్ క్లబ్ సభ్యుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. మండలంలోని గిద్ద శివారులో ఉన్న మైసమ్మ ఆలయం వద్ద సుమారు 250 మంది సమావేశమయ్యారు. 1986లో ఏర్పాటు చేసిన క్లబ్‌లోని సభ్యులు కలుసుకొని ఒకరికొకరు ఆత్మీయంగా పలుకరించుకున్నారు. చిన్ననాటి విషయాలను గుర్తు చేసుకున్నారు. క్లబ్ ఫౌండర్లకు శాలువాలు కప్పి జ్ఞాపికలను అందజేశారు. కడెం భైరయ్య, బచ్చు కరుణాకర్, కట్ట ఈశ్వర్, సామాల రాజేశ్వర్, కట్ట గురుచరణ్, రంగు రవీందర్‌గౌడ్, నామాల లింబాద్రి పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న యూత్ సభ్యులు

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న సామాజిక సమరసత వేదిక ప్రతినిధులు

కామారెడ్డి, ఫిబ్రవరి 25 : సామాజిక సమరసత వేదిక కామారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని టేక్రియల్‌లో సమతా మూర్తుల జయంతుల సందర్భంగా ఆదివారం పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జిల్లా సమయోజకులు బాల్‌రాజ్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు రాజేందర్, నగర కన్వీనర్ దత్తురావు, ప్రధాన కార్యదర్శి మన్నె కృష్ణ, సాయిలు, నర్సింహులు, నర్సయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రోటరీ క్లబ్ వార్షికోత్సవం

విద్యార్థులకు సైకిళ్లను అందజేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

కామారెడ్డి, ఫిబ్రవరి 25 : జిల్లా కేంద్రంలో కామారెడ్డి రోటరీ క్లబ్‌లో 49వ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు పోలబోయిన సత్యం మాట్లాడుతూ.. గతంలో పని చేసిన అధ్యక్షులు శక్తివంచన లేకుండా సామాజిక కార్యక్రమాల్లో సేవలు చేసినందుకు క్లబ్ స్థిరంగా, పట్టిష్టంగా ఉందని అన్నారు. అనంతరం పూర్వ అధ్యక్షులను సన్మానించారు. ఐదుగురు విద్యార్థులకు సైకిళ్లను అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి రాజనర్సింహారెడ్డి, ప్రతినిధులు శ్రీశైలం, కాశీనాథం, ధనంజయ, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ బాలరాజు, చంద్రశేఖర్, వెంకటరమణ, కృష్ణమూర్తి, కాశీనాథరావు, అంజయ్య, హరిస్మరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

పిట్లం, ఫిబ్రవరి 25: వాహనదారులు రోడ్డు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్సై నీరేశ్ అన్నారు. ఆయన ఆదివారం పిట్లంలోని జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. వాహనదారులు అన్ని ధ్రువీకరణ పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ.. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఆయనవెంట ఏఎస్సై లింబాద్రి, సిబ్బంది ఉన్నారు.

వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న ఎస్సై, ఏఎస్సై